క్లుప్తంగా

రేపు ఉచిత వైద్యశిబిరం

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ చౌరస్తాలోని జోయాలుకాస్ సమీపంలో గల పద్మాక్షి పాలీ క్లినిక్‌లో ఈనెల 4వ తేదీన ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు రఘు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించనున్న శిబిరంలో షుగర్, థైరాయిడ్, గుండె సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 99559 96166, 91338 93360 నంబర్లకు కాల్‌చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

అభివృద్ధికి సహకరించండి



మడికొండ: కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని మడికొండలోని అయోధ్యపురం రోడ్డు టీఎస్ జీఓఎస్ కాలనీవాసులు కోరారు. ఈమేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజును హనుమకొండలోని తన నివాసంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బుర్ర శ్రీధర్, అనంత రాములు, సురేందర్, యాదగిరి, బేరింగ్ రమేష్, బైరి లింగమూర్తి, కుర్ల మోహన్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించాలి



వరంగల్ అర్బన్: ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించాలని బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ అన్నారు. లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకుని వరంగల్ తూర్పు నియోజకవర్గానికి సంబంధించిన స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రికల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమానికి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని, అలాంటి ఓటును ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నోడల్ అధికారి కోల రాజేష్‌కుమార్, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సెక్రటరీ విజయలక్ష్మి, ఈఈలు బీఎల్ శ్రీనివాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

‘పౌష్టికాహార లోపంతోనే ఆటిజం’

హన్మకొండ చౌరస్తా: గర్భిణులు సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల పుట్టే పిల్లల్లో ఆటిజం సమస్య తలెత్తుతుందని మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకురాలు బండా రామలీల వివరించారు. ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణంలో నర్సింగ్, బీఈడీ కళాశాల విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామలీల మాట్లాడుతూ ప్రస్తుత జనాభాలో 3శాతం మంది మానసిక దివ్యాంగతతో బాధపడుతున్నారని చెప్పారు. వయస్సుకు తగ్గట్లుగా పిల్లల్లో రావాల్సిన మానసికపరమైన ఎదుగుదల రాకుండా ఉండడమే ఆటిజం అని అన్నారు. ఆటిజం పిల్లలకు ప్రత్యేక కార్యక్రమాల ద్వారా శిక్షణ ఇస్తూ నైపుణ్యం పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సుదీప్, వసుధ, మల్లికాంబ సంస్థ బాధ్యులు కల్యాణ్, ప్రొఫెసర్ పద్మ, సదానందం, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

హన్మకొండ కల్చరల్: ఈనెల 7న వరంగల్‌లోని గోపాలస్వామి గుడి తోటమైదానంలో జీబీ కల్చర్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది పురస్కారాల ప్రదానం, కళల జాతర కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు కళల జాతర పోస్టర్లను ఓల్డ్ సిటీ క్యాంప్ కార్యాలయంలో మంత్రి కొండా సురేఖ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ జడల శివ, హరిత, గొండ శ్రీనివాస్, సిటీ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న, టీపీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలి

విద్యారణ్యపురి: దీర్ఘకాలిక రోగాలు కలిగిన ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గర్భిణులు, వికలాంగులు, ఉద్యోగ విరమణకు ఆరునెలల సమయం ఉన్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లా శాఖా బాధ్యులు కోరారు. ఈమేరకు కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సదాశివరెడ్డి, జనరల్ సెక్రటరీ పెండెం రాజు, బాధ్యులు రవీందర్‌రాజు, మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో సౌకర్యాలు కల్పించాలి

● ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి పక్కన అధికారులు

ఆత్మకూరు : ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధిహామీ పథకం కూలీలు, వ్యవసాయ కూలీలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ పని ప్రదేశాలలో తగిన సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. అలాగే గ్రామాలలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి రాజేందర్, సీఐ క్రాంతికుమార్, వైద్యాధికారి స్పందన, ఈజీఎస్ ఏపీఓ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల తర్వాత బీఆర్‌ఎస్ భూస్థాపితం

● బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాంరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరాంరెడ్డి

దామెర : పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్‌ఎస్ భూస్థాపితం కావడం ఖాయమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, దామెర మాజీ సర్పంచ్ గురిజాల శ్రీరాంరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఆర్‌ఎస్‌కు అభ్యర్థులు ఎవరు ముందుకు రావడం లేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. దేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు నరేంద్రమోదీ అని తెలిపారు. మరోమారు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుచేసి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్రంలో 10 నుంచి 12 పార్లమెంట్ స్థానాలు బీజేపీ గెలువనుందని జోష్యం చెప్పారు. వరంగల్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్‌ను భారీ మెజారిటీలో గెలిపించాలని పిలుపునిచ్చారు. కడియం శ్రీహరి తన నియోజక ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీలో చేరే వారెవరైనా తమ పదవులకు రాజీనామా చేసే చేరుతున్నారని గుర్తుచేశారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తే బీఆర్‌ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హితవు పలికారు. సమావేశంలో జిల్లా నాయకులు ముత్యాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్‌కుమార్, నాయకులు ఎక్కలదేవి రమేశ్, సార ఐలయ్య, తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆత్మకూరు : మండలంలోని నీరుకుళ్ల ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా నేడు(బుధవారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని విద్యుత్ శాఖ ఏఈ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని నీరుకుళ్ల, హౌజ్ బుజుర్గు, కటాక్షపూర్ గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని పేర్కొన్నారు.

పోచారం ఫీడర్ పరిధిలో..

పరకాల : విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా గట్లకానిపర్తి సబ్‌స్టేషన్ పరిధిలో(పోచారం ఫీడర్)లో నేడు (బుధవారం) ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పరకాల ఏఈ గజ్జెల సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా పోచారం ఎక్స్‌ప్రెస్ ఫీడర్‌లో సాయంత్రం 4గంటల నుంచి 6గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుతుందని ఏఈ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయానికి వినియోగదారులు, రైతులు సహకరించాలని ఏఈ కోరారు.

కొత్తకొండ సబ్‌స్టేషన్ పరిధిలో..

వేలేరు : కొత్తకొండ సబ్‌స్టేషన్ పరిధిలోని ఎర్రబెల్లి ఫీడర్ పరిధిలో మరమ్మతులు (చెట్ల కొమ్మలను తొలగించడం) చేపడుతున్న దృష్ట్యా బుధవారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు త్రీఫేజ్ విద్యుత్ సరాఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ కుమారస్వామి మంగళవారం ప్రకటనలో తెలిపారు. సింగిల్ ఫేజ్ విద్యుత్ సరాఫరా ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

రూ.88వేల నగదు సీజ్

కమలాపూర్ : ఎలాంటి ఆధారాలు, సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.88 వేల నగదును మంగళవారం పట్టుకున్నట్లు కమలాపూర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఇ.హరికృష్ణ తెలిపారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కమలాపూర్‌లోని అంబేడ్కర్ సెంటర్‌లో మంగళవారం పోలీసు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. ఆ తనిఖీల్లో హుజూరాబాద్‌కు చెందిన ఎర్రం మమత వద్ద నుంచి రూ.88 వేలు పట్టుకున్నామని, ఆమె వద్ద ఆ డబ్బులకు సంబంధించి ఎలాంటి ఆధారాలు, సరైన పత్రాలు లేకపోవడంతో ఆ డబ్బులను సీజ్ చేసి కరీంనగర్ డీఆర్డీఓ, జిల్లా గ్రీవెన్స్ కమిటీ నోడల్ అధికారి శ్రీధర్‌కు అప్పగించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

వాహనాల తనిఖీ

వేలేరు : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్థానిక పోలీసులు మండల వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు చేపట్టారు. పీచర క్రాస్‌రోడ్డు వద్ద మంగళవారం హనుమకొండ వైపు వెళ్లే వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్సై హరిత మాట్లాడుతూ.. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న నేపథ్యంలో అక్రమంగా నగదు, మద్యం, ఇతర ప్రలోభాలకు గురిచేసే వస్తువులు తరలించొద్దన్నారు. తనిఖీలో పోలీసులు ఉన్నారు.

నియామకం



కనకాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి

వేలేరు : బీజేపీ హనుమకొండ జిల్లా కార్యదర్శిగా మండలంలోని పీచర గ్రామానికి చెందిన బండ్ల కనకాచారిని ఆపార్టీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మంగళవారం నియమించారు. ఈసందర్భంగా కనకాచారి మాట్లాడుతూ.. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గండు సారయ్య, మండల అధ్యక్షుడు కాట్రేవుల రాజు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

బైక్ అపహరణ

సంగెం : ఇంటి ఎదుట పార్క్‌చేసిన ద్విచక్రవాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తి అపహరించినట్లు ఎస్సై ఎల్.నరేష్ తెలిపారు. మార్చి 22న మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి రాజు తన ఇంటి ఎదుట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ పక్కన పార్కు చేయగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారని తెలిపారు. రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ పేర్కొన్నారు.

బీజేపీతో ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం



సమావేశంలో మాట్లాడుతున్న భిక్షపతి

ధర్మసాగర్ : కేంద్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంతోనే దేశ ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి ఆరోపించారు. మండల కేంద్రంలో మంగళవారం రాజారపు రత్నం అధ్యక్షతన జరిగిన సీపీఐ మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి ప్రజాస్వామ్య వాదం, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలను చైతన్యం చేయవలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో, జిల్లాలో సాగు నీరు అందక పంటలు ఎండిపోవడం వల్ల రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎండిన పంటలకు పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మండల కార్యదర్శి కొట్టె వెంకటేష్, ప్రభాకర్, చిలుక బాబు, గోకల రాజయ్య, దోకి రాజయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రమాదేవి

నడికూడ : మండలంలోని రామకృష్ణపూర్ ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఏపీఎం రమాదేవి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. మొదటి రకం వరి ధాన్యానికి రూ.2,203, రెండో రకానికి రూ.2,183 మద్దతు ధర ఇస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లోను ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనాన్ని కాపాడుకోవాలి



కృపాసాగర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ధర్మసాగర్ : అంతరించి పోతున్న చిత్రలేఖనాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని మల్లక్‌పల్లి జెడ్పీఎస్ఎస్‌లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన డ్రాయింగ్ మాస్టర్ గజ్జెల కృపాసాగర్‌ను మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కృపాసాగర్‌కు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ డ్రాయింగ్ అవార్డు ఇప్పించడంలో కృషి చేస్తానని తెలిపారు. హెచ్‌ఎం నాగేశ్వరీ మాట్లాడుతూ.. కృపాసాగర్ 40ఏళ్లకు పైగా పనిచేసి ఇటీవల ఉద్యోగ విరమణ పొందారని ఆయన పాఠశాలకు అందించిన సేవలను కొనియాడారు. ష జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఎంపీటీసీ కరుణాకర్‌రెడ్డి, పీఆర్‌టీయు హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తిరుపతిరెడ్డి, శ్రీహరి, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవీందర్‌రెడ్డి, గఫార్, ఉపాధ్యాయులు రాంచందర్, సోమశేఖర్, రాజమహ్మద్, వినయ్‌కుమార్, ప్రేమ్ రెడ్డి, నవీన్‌కుమార్ , రజిత, స్వరూపరాణి, భిక్షపతి, మైసయ్య, ప్రభాకర్ రెడ్డి, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగికి సన్మానం

మడికొండ: మెట్టుగుట్ట దేవాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిసూ పదవీ విరమణ చేసిన ఉద్యోగి కలవల రామకృష్ణారావును మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు దంపతులను ఆలయ ప్రాంగణంలో అభినందించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషుభారతి, ఆలయ చైర్మన్ పైడిపాల రఘుచందర్, అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, పారుపల్లి సత్యనారాయణ శర్మ, విష్ణువర్ధనాచార్యులు, ధర్మకర్తలు బైరి రాజు, వస్కుల ఉమ, దండిగం శ్రీనివాస్, రొడ్డ దయాకర్, బోగి కేదారి, మాడిశెట్టి జ్ఞానేశ్వరి, స్థానికులు కుర్ల మోహన్, బైరి లింగమూర్తి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విహారయాత్రకు తరలిన విద్యార్థులు



పాండవుల గుట్టను సందర్శిస్తున్న విద్యార్థులు



రామప్పలో విద్యార్థులు

కమలాపూర్ : మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు మంగళవారం విజ్ఞానయాత్రకు తరలివెళ్లారు. భూపాలపల్లి జిల్లాలోని పాండవుల గుట్ట, ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయాన్ని సందర్శించి అక్కడి చారిత్రక కట్టడాలను విద్యార్థులు తిలకించారు. పాండవుల గుట్ట వద్ద రాక్‌లైన్, రాక్ ఆర్ట్, రామప్ప శిల్పాల గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. పీఎంశ్రీ పథకంలో భాగంగా విజ్ఞాన, విహార యాత్ర ద్వారా విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోనే అవకాశం లభించిందని ప్రిన్సిపాల్ మల్లయ్య తెలిపారు. ఏటీపీ కె.రవి, డిప్యూటీ వార్డెన్ రమేశ్, ఏఎస్ఓ విజయ్, ఉపాధ్యాయులు రజిత, దీప, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్‌పై కఠిన చర్యలు



హద్దు రాళ్లు తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

పరకాల : పట్టణంలో అక్రమంగా వెలసిన లేఅవుట్‌లపై చర్యలు తీసుకుంటామని పరకాల మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహ హెచ్చరించారు. పరకాల ఎల్ఐసీ కార్యాలయం ఎదుట కొందరు అక్రమంగా లేఅవుట్‌లు ఏర్పాటు చేసి ప్లాట్లు విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు టీపీఓ రాజు, టీపీఎస్ ఖురేషి పర్యవేక్షణలో సంబంధిత లేఅవుట్ హద్దు రాళ్ల తొలగించారు. ఎలాంటి అనుమతి లేకుండా లేఅవుట్‌లు ఏర్పాటు చేస్తే నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని నర్సింహ స్పష్టం చేశారు.

సర్వాయి పాపన్న చిరస్మరణీయుడు



ఎల్కతుర్తి: సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాజీపేట : సబ్బండ జాతులను ఏకంచేసి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకుని అమరుడైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిరస్మరణీయుడని రెడ్‌క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షుడు పెద్ది వెంకట నారాయణగౌడ్ కొనియాడారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. పాపన్న వర్ధంతి సందర్భంగా కాజీపేట చౌరస్తాలో బాటసారులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మంగళవారం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌని సాంబయ్య, బుర్ర శ్రీనివాస్, పల్లగాని అమ్మయ్య, ముంజ వెంకట్రాజం, బైరి ప్రభాకర్, మారగోని విజేందర్, బుంగని రాజేంద్రప్రసాద్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నకు ఘన నివాళి

ఎల్కతుర్తి : మండలంలోని బస్టాండ్ వద్ద మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని మాజీ సర్పంచ్ గొడిశాల యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. టీపీసీసీ సభ్యుడు బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, నాయకులు తంగళ్లపల్లి రమేశ్, రత్నాకర్, పెండ్యాల తిరుపతి, సాతూరి ప్రభాకర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వర్‌రావు, బుర్ర రవికుమార్, శనిగరం వెంకటేష్, ప్రదీప్‌గౌడ్, చల్లా మల్లికార్జున్, సాంబరాజు, ప్రశాంత్, గుడెల్లి నవీన్, కడారి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

సంగెం : మండలంలోని ఆశాలపల్లి మాజీ సర్పంచ్ బొల్లెబోయిన కిశోర్‌యాదవ్ బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పార్టీ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి తెలిపారు. సోమవారం రాత్రి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి నివాసంలో పరకాల అధికార ప్రతినిధి జనగాం రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో కిశోర్‌యాదవ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట 150 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు మెట్టుపల్లి రమేశ్, ఇండ్ల రవికుమార్, గుమ్మడి హరిబాబు, బిక్కిరెడ్డి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

మాదిగలపై కాంగ్రెస్ చిన్నచూపు

● సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం
● ఎంపీ సీటు కేటాయించకపోవడంతో ఎమ్మార్పీఎస్ ఆందోళన



సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

పరకాల : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తరపున మాదిగలకు ఒక్క ఎంపీ సీటు కూడా కేటాయించకపోవడంపై ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మంగళవారం నిరసన తెలియజేశారు. ఈమేరకు పరకాల పట్టణంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అంబేడ్కర్ కూడలిలో చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ మాట్లాడారు. మాదిగలను చిన్నచూపు చూస్తున్న రేవంత్‌రెడ్డి వైఖరి మార్చుకోవాలన్నారు. బీఆర్‌ఎస్‌లో ఓటమి ఖాయమన్న భయంతో కాంగ్రెస్‌లో చేరిన కడియం కావ్యకు కాంగ్రెస్ పార్టీ తరపున వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి స్థానాన్ని కేటాయించడం హేయమన్నారు. పార్టీని నమ్ముకున్న మాదిగలకు అన్యాయం చేసి పదవుల కోసం పార్టీలో చేరిన వారికి ఎంపీ టికెట్ కేటాయించడం అన్యాయమన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 75 శాతం ఉన్న మాదిగలకు ఎంపీ సీటు కేటాయించకపోవడం దారుణమన్నారు. ఇకనైనా రాష్ట్రంలోని ఒక ఎంపీ స్థానానికి మాదిగలకు కేటాయించాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఎస్పీ పరకాల నియోజకవర్గ మంద రాజు మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాతల రమేశ్, నాయకులు గోవిందు రవీందర్ మాదిగ, పట్టణ అధ్యక్షుడు బొచ్చు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఎమ్మార్పీఎస్ నాయకులపై కేసు నమోదు చేసినట్లు పరకాల సీఐ రవిరాజు తెలిపారు. మంగళవారం పరకాల అంబేడ్కర్ సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎన్నికల సమయంలో ధర్నాలు, రాస్తారోకోలు, దిష్టిబొమ్మల దహనం కోడ్ ఉల్లంఘన పరిధిలోకి వస్తాయన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఇన్‌చార్జ్ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లెల మురళి, గోవిందుల రవికుమార్, మంద రాజు, ఏకు శంకర్‌తో పాటు మరికొందరు కార్యకర్తలపై పరకాల పోలీసులు కేసు నమోదు చేశారు.

కావ్యను కలిసిన కాంగ్రెస్ నాయకులు



కడియం కావ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

వేలేరు : కాంగ్రెస్ పార్టీలో చేరిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని, కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను పీచర ఎంపీటీసీ జల్తారి సంపత్ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ గట్టయ్య, సమ్మయ్య, తిరుపతి, మండల సంపత్, సుధాకర్, మల్లయ్య తదితరులు ఉన్నారు.